**DAY & DATE: SATURDAY, JUNE 21st, 2025**

**Matter: Silver Jubilee Celebrations**

**As appeared in the Newspapers:**

**ANDHRA JYOTHI**
(Karnataka News, Page No. 7)

ABN ఆంధ్రజ్యోతి

# ఆస్తులు కాదు... హృదయాలు గెలవాలి

## బీఎన్ఎంఐటీ రజతోత్సవంలో స్వామీజీ పిలుపు



సంస్థ రజతోత్సవంలో స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ తదితరులు

బెంగళూరు, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): ఆస్తులు సంపాదించడం గొప్ప కాదని, ప్రజల హృదయాలను గెలవాలని, మానవత్వాన్ని పెంపొందింప చేసుకోవాలని హరిహరపుర ఆదిశంకరాచార్య శారదాలక్ష్మీనరసింహ పీఠాధిపతి స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ పిలుపునిచ్చారు. బీఎన్ఎంఐటీ కళాశాల రజతమహోత్సవ వేడుకలను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్వాస ఉండేవరకు పేరు ఉండాలని, బతికినప్పుడు ప్రజలకు సేవ చేయకపోతే జీవితానికి సార్థకత ఉండదన్నారు. చావు అకస్మికమని, అందుకే నిరంతరం సానుకూల ధోరణితో ఉండాలన్నారు. ఇతరులపట్ల మంచిగా మాట్లాడాలని ప్రకృతికి వ్యతిరేకంగా ఉండరాదన్నారు. ప్రకృతి మనకు ఎంతో ఇచ్చిందని కాపాడుకోవడం కూడా కీలకమన్నారు. మనసు నియంత్రణ సాధిస్తే జీవితంలో విజయం పొందినట్టే అన్నారు. కొందరు మాట్లాడడమే సాధన అనుకుంటారని, సాధన అంటే మనం సాధించింది ఏమిటనేది ముఖ్యమన్నారు. మానె కుటుంబం విద్యాసంస్థల నిర్మాణంలో లక్షలాదిమందికి ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ ఎస్ విద్యాశంకర్ మాట్లాడుతూ ఎంతోమంది వ్యక్తులకు బీఎన్ఎం సంస్థ ప్రేరణగా నిలిచిందన్నారు. 25ఏళ్లలో 8వేలమంది డిగ్రీలు పూర్తి చేశారన్నారు. ప్రతిపక్షనేత ఆర్ అశోక్ ముఖ్యులుగా పాల్గొనగా, బీఎన్ఎంఐటీ ఉపాధ్యక్షులు అశోక్ ఆర్ మానె, డిప్యూటీ డైరెక్టర్ జీఎన్ కృష్ణమూర్తి, డీన్ ఈశ్వర్‌మానె, అధ్యక్షులు నారాయణరావు మానె, డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎన్వై కులకర్ణి, టీజే రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.